# FLASH SURVEY REPORT

# Kavitha Impact on Telangana Politics



Prepared by

**VOTA Media House**

September 2025

## సర్వే వివరాలు

శాంపిల్స్ – 1000
మెథడాలజీ – రాండమ్

పురుషులు – 57%
మహిళలు – 43%

## వయస్సు వారీగా

18-25 (17 శాతం)
26-35 (28 శాతం)
36-45 (27 శాతం)
46-60 (21 శాతం)
60కి పైగా (7 శాతం)

## చేసే పని ఆధారంగా




విద్యార్థులు (17 శాతం)
రైతులు (12 శాతం)
ఉద్యోగులు (14 శాతం)
వ్యాపారులు (21 శాతం)
గృహిణులు (29 శాతం)
ఇతరులు (7 శాతం)

## సర్వే కాలం, పరిధి

సెప్టెంబర్ 4 నుంచి 8 వరకు, ఉమ్మడి పది జిల్లాలు




# 1.కవిత తన పదవులకు రాజీనామా చేసిన విషయం మీకు తెలుసా?




**కవిత రాజీనామా విషయం మెజారిటీ ప్రజలకు తెలుసు**
**ఆమె ఏయే పదవులకు రాజీనామా చేశారో కూడా స్పష్టంగా తెలుసు**




## 2.కవిత రాజీనామా చేశారని తెలియగానే మీకు ఏం అనిపించింది?




**కవిత రాజీనామా విషయాన్ని మెజారిటీ ప్రజలు ముందుగానే ఊహించారు**
**కొంత మందికి మాత్రమే షాకింగ్ న్యూస్ అనిపించింది**




# 3.కవిత రాజీనామా వలన బిఆర్ఎస్ బలహీనపడుతుందని అనుకుంటున్నారా?




**కవిత రాజీనామాతో బిఆర్ఎస్‌కు ఎంతో కొంత నష్టం**
**నష్టం లేదన్న వాళ్ళు కూడా గణనీయంగా ఉండటం విశేషం**




## 4. భవిష్యత్తులో కవిత ఏం చేస్తారని అనుకుంటున్నారు?




**కవిత సొంత పార్టీ పెడతారన్నది మెజారిటీ ప్రజల అభిప్రాయం**
**పార్టీ పెట్టాక మరో పార్టీలో విలీనం చేయొద్దని కూడా చెప్తున్నారు**




# 5.కవిత సొంత పార్టీ పెడితే మీరు మద్దతిస్తారా?




**కవిత సొంత పార్టీకి వెంటనే మద్దతు రాకపోవచ్చు**
**పార్టీ ఎజెండానే ఆమె భవిష్యత్తును డిసైడ్ చేస్తుంది**




# 6. బిఆర్ఎస్ మద్దతు లేకున్నా కవిత బలమైన నాయకురాలేనా?




**కవితను బిఆర్ఎస్ నీడలో ఎదిగిన నేతగానే చూస్తున్నారు**
**అయితే ఆమెకు మంచి భవిష్యత్తు ఉండే అవకాశం లేకపోలేదు అంటున్నారు**




## 7. హరీష్, సంతోష్‌లపై కవిత చేసిన ఆరోపణలను మీరు నమ్ముతున్నారా ?




**కవిత ఆరోపణలు ప్రజలను బలంగా ప్రభావితం చేస్తున్నాయి
ఇంటిగుట్టును బయటపడేసిందని అనుకుంటున్నారు**




## 8. కవిత రాజీనామాకు కారణం ఎవరనుకుంటున్నారు?




**కవిత రాజీనామాకు ఇంటిగొడవలే ప్రధాన కారణం అంటున్నారు**
**హరీష్, రేవంత్‌ల ప్రభావం కూడా బాగానే ఉన్నట్లు కనిపిస్తున్నది**




## 9. కవిత రాజీనామా వలన తెలంగాణలో ఏ పార్టీకి కలిసొస్తుంది?




**కవిత రాజీనామా కాంగ్రెస్‌కు ఎక్కువగా కలిసొస్తుందని భావిస్తున్నారు**
**బిఆర్ఎస్‌కు భారీ డ్యామేజీ తప్పేలా లేదని అనుకుంటున్నారు**




## 10. బిఆర్ఎస్‌లో అన్యాయం జరిగినందుకే కవిత రాజీనామా చేశారా?




**కవితకు బిఆర్ఎస్ వల్లే అవకాశాలు వచ్చాయనేది బలమైన టాక్**
**జాగృతి వల్ల బిఆర్ఎస్ కూడా లాభపడిందన్న అభిప్రాయం ఉంది**




# 11. కల్వకుంట్ల కుటుంబంలో గొడవలకు కారణం?




**వారసత్వ రాజకీయాలే అసలు అంశంలా కనిపిస్తోంది**
**అవినీతి సొమ్ములో వాటాల పంపిణీ కూడా మరో అంశం అంటున్నారు**




# 12. కవిత రాజీనామా వలన తెలంగాణ రాజకీయాల్లో మార్పు ఉంటుందా?




**కవిత రాజీనామా ప్రభావం ఏంతో కొంత మేర ఉంటుదనిపిస్తుంది**
**హరీష్, సంతోష్ స్పందనను బట్టి మరింత క్లారిటీ వస్తుంది**




# 13. బీసీ రిజర్వేషన్ల గురించి కవిత మాట్లాడటంపై మీ అభిప్రాయం?




**బీసీల గురించి కవిత మాట్లాడటాన్ని పెద్దగా నమ్మడం లేదు**
**తన సొంత రాజకీయం కోసమే ఇదంతా అనుకుంటున్నారు**




# 14. బీసీ ఎజెండా ఎత్తుకోవడం ద్వారా కవిత ఇమేజ్‌లో మార్పు ఉంటుందా?




**బీసీ ఎజెండా ఆమె ఇమేజ్‌లో పెద్దగా మార్పు తెచ్చేలా లేదు**
**లిక్కర్ కేసుతో పాటు బీసీ విషయంలో కూడా బద్నాం అయ్యే ఛాన్స్**



## 15. లిక్కర్ స్కాంలో కవిత పాత్ర ఉందని అనుకుంటున్నారా?





**లిక్కర్ కేసులో కవిత ఉండొచ్చన్నదే ఎక్కువ మంది అభిప్రాయం**
**ఆమె అభిమానులు మాత్రం వెనకేసుకొస్తున్నారు**



# ప్రజా స్పందన

**హరీష్ రావు కొంత సొమ్ము వెనకేసుకున్నాడు**
**తెలంగాణకు కాబోయే సీఎం హరీష్ రావే**
**కెటిఆర్‌ను ఎప్పటికైనా పక్కకు తప్పించగలడు హరీష్**
**మంచి ఊపు మీద ఉన్న బిఆర్ఎస్ గాలి తీసేశారు కవిత**
**కెసిఆర్ కుటుంబ గొడవల వలన కాంగ్రెస్, బిజెపి లాభపడతాయి**
**ఈ పరిణామాలు చూస్తుంటే బిజెపిలో బిఆర్ఎస్ విలీనం ఖాయం అనిపిస్తోంది**
**మున్ముందు కవిత మరిన్ని పెద్ద పెద్ద విషయాలు చెప్తారు**
**హరీష్ కోసం బిజెపి ఎప్పటి నుంచో గాలం వేస్తున్నది**
**కవిత బెయిల్ పైనే ఉంది, బిజెపి అనుకుంటే మళ్ళీ జైలుకే**
**రానున్న రోజుల్లో కవిత మరింత బలమైన శక్తిగా ఎదుగుతుంది**
**ఆమె దగ్గర డబ్బు బాగా ఉంది, పార్టీ పెడుతుంది**
**నిజామాబాద్‌లో ఆమెను కావాలనే పార్టీ నేతలు ఓడించారు**
**వారి వెనకాల హరీష్ రావు ఉన్నాడని అందరికీ తెలుసు**
**హరీష్ రావు మేకవన్నె పులి, అన్నీ కుట్రలు కుతంత్రాలే**
**కవిత వెనకాల రేవంత్ రెడ్డి లేడు**
**తెలంగాణలో బిజెపి ప్రత్యామ్నాయంగా ఎదగడానికి ఇవి ఉపయోగపడతాయి**
**కెసిఆర్ కడుపులో ఇలాంటి లిక్కర్ రాణి ఎలా పుట్టిందయ్యా?**
**కుటుంబ గొడవల వల్ల కెసిఆర్ ఆరోగ్యానికే ప్రమాదం వచ్చేలా ఉంది**
**కవిత కూడా అవినీతి చేసింది, లేకపోతే అన్ని ఆస్తులు ఎక్కడివి?**
**కెసిఆర్ మాదిరే కవిత కూడా మాటల గారడీ చేస్తోంది**
**త్వరగా సిబిఐ విచారణ చేసి, కల్వకుంట్ల కుటుంబం తిన్నది కక్కించాలి**
**స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు పెద్ద దెబ్బే తగులుతుంది**
**హరీష్ రావు కవితకు గట్టి రిప్లయ్ ఇవ్వకపోవడం మైనస్**
**హరీష్ రావును కూడా కెసిఆర్ వెళ్ళగొట్టే అవకాశం ఉంది**
**అన్నను వదిలేసి హరీష్, సంతోష్‌లను టార్గెట్ చేయడం ఏంటి?**
**కల్వకుంట్ల ఫ్యామిలీ డ్రామాతో హరీష్‌కు ఎసరు పెట్టేలా ఉన్నారు**
**సింగరేణి కార్మికులకు కవిత చాలా చేసింది**
**ఒక కుట్ర ప్రకారమే ఆమెను గౌరవాధ్యక్షురాలిగా తీసేశారు**
**హరీష్ రావు ప్రజల మనిషి, ఆయన్ని ఎవరూ ఏం చేయలేరు**
**చిన్న చిన్న లీడర్లను పక్కన కూర్చోబెట్టుకుంటే కవిత ఇమేజ్ పెరగదు**





# ప్రజా స్పందన

కనీసం ఓ స్థాయి ఉన్న లీడర్లు ఆమెతో లేకపోతే భవిష్యత్ కష్టం
బీసీల గురించి కనీసం కవిత మాట్లాడింది కదా
బిఆర్ఎస్ పార్టీపైన కెటిఆర్‌కు మాత్రమే కాదు కవితకు కూడా హక్కు ఉంటుంది
కవితపై ఎవరెవరినో ఉసిగొల్పుతున్నారు కెటిఆర్, అది సరి కాదు
హరీష్ రావు ఎప్పుడూ సేఫ్ గేమే ఆడతాడు
కల్వకుంట్ల కుటుంబం అవినీతి చేయలేదంటే ఎవరూ నమ్మరు
చంద్రబాబు లాగా పార్టీని గుంజుకునే పనిని హరీష్ ఏదో ఒక రోజు చేస్తాడు
ఈలోగానే హరీష్‌ను బయటకు పంపేందుకు కెటిఆర్ ప్లాన్ చేస్తుండు
ఈ క్షణం హరీష్ పిలిస్తే బిఆర్ఎస్ లీడర్లు చాలామంది బయటకు వస్తారు
అవినీతి చేసిండు కనుకే హరీష్ కవిత విషయంలో సైలెంట్‌గా ఉన్నాడు
కవిత జాగృతి వల్ల బిఆర్ఎస్ కూడా లాభపడింది
జాగృతి నేతలను మేనేజ్ చేసే పనిలో కెటిఆర్
ఇంకో పదేళ్లకైనా తెలంగాణ తొలి మహిళా సీఎం కవితే
రేవంత్ రెడ్డి సీఎం అవుతారని ఎవరైనా ఊహించారా? కవిత కూడా అంతే
అసలు ఇదంతా కెసిఆర్ ఆడిస్తున్న డ్రామా
ఆమె ఫోన్ కాల్ చేస్తే బిఆర్ఎస్ నుంచి బయటకు వచ్చేవారు ఉన్నారు
'మంచం పొత్తు, కంచం పొత్తు' అనే వ్యాఖ్యలపై కెటిఆర్ స్పందించకపోవడం దారుణం
సొంత చెల్లెకు అండగా ఉండలేని కెటిఆర్, రాష్ట్ర మహిళలకు ఏం భరోసా ఇస్తారు?
ఈటెలకు హరీష్ రావు పరోక్షంగా సహకరించబట్టే హుజారాబాద్‌లో ఓటమి
సంతోష్ రావు తండ్రి కూడా ఉద్యోగాల పేరుతో మోసం చేసిండు
చంద్రబాబును కవిత కలిసిందని యూట్యూబ్‌లో వస్తోంది, నిజమెంతో మరి
బిఆర్ఎస్ ఇప్పుడు మూడు ముక్కలు, దేఖేటోడే లేడు
బిఆర్ఎస్ ఉంటే ఎంత? లేకపోతే ఎంత? అని కవిత అనడం కరెక్ట్ కాదు
ఎంతో మంది రాజకీయ భవిష్యత్తు అయోమయం అవుతుంది కదా
చెల్లెలి సెంటిమెంట్ ఆంధ్రాలో ఫెయిల్ అయినా తెలంగాణలో వర్కవుట్ అవుతది
కెటిఆర్ మొఖం మీద అంటాడు, హరీష్ మనసులోపెట్టుకొని పగ సాధిస్తాడు
హరీష్ అన్న దేవుడు, ఆయన గురించి కవితకు ఏం తెలుసు?
కెసిఆర్ కోసమే హరీష్ ఇంకా కుటుంబ గొడవలను భరిస్తున్నాడు
హరీష్‌లో ఎవరికీ కనిపించని దొరతనం ఉంటది, బూతులు తిడతాడు
మామ కెసిఆర్‌ను ఓడించడానికి వంటేరు ప్రతాపరెడ్డితో చేతులు కలిపాడు





# ప్రజా స్పందన

పదేళ్ళలో ఏనాడు నోరువిప్పని కవిత, ఇప్పుడు ఏదో ఆశించి ఇవన్నీ చెప్తోంది
కవిత చేస్తున్న ఆరోపణల్లో కచ్చితంగా నిజం ఉంటది, ఆమె ఇంటి మనిషి కనుక
ఏం వ్యాపారాలు చేసి కెసిఆర్ కుటుంబం ఇంత ఆస్తి సంపాదించింది
అవినీతి సొమ్ము ఎక్కువై, తిన్నది అరక్క బయటపడుతున్నారు
రేవంత్ రెడ్డి మొనగాడు, వాళ్ళలోన వాళ్ళకే గొడవలు పెట్టిండు
కెటిఆర్‌పై ఉన్న ఆరోపణలపై కవిత మాట్లాడకపోవడమే అనుమానాలకు తావిస్తోంది
సంతోష్, హరీష్‌ల గురించి కవిత చెప్పినదాంట్లో తప్పేం లేదు
హరీష్ రావుకు భయపడి, కెసిఆర్ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశాడు
రాఖీ కట్టించుకోకపోవడం కూడా రాజకీయ వ్యూహంలో భాగమే
కవిత మాటల వల్ల కాళేశ్వరంలో అవినీతి కన్ఫర్మ్ అయ్యింది
కవిత పార్టీ పెట్టినా, మరే పార్టీలో విలీనం చేయకూడదు
ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి ఎందుకు శిక్ష పడటం లేదు
బిజెపియే అందరినీ ఆడిస్తున్నది
కెసిఆర్ వదిలిన బాణం కవిత
చివరకు కుటుంబమంతా ఒక్కటవుతారు
ఇప్పుడు విమర్శిస్తున్నవాళ్ళు నోరెళ్ళబెడతారు
కవిత జూబ్లీహిల్స్‌లో పోటీ చేస్తే ఫైట్ టైట్ అవుతుంది
బిఆర్ఎస్ ఓట్లు చీలిపోతాయి, కాంగ్రెస్‌కు కూడా కష్టమే
కవిత పోటీ చేయకున్నా, ఆమె తరపున ఎవరినైనా నిలబెట్టాలి

VOTA

## THANK YOU & NAMASTHE



KRISHNA KAMBALAPALLY
CEO

VOTA SURVEYS & STRATAGIES

ROAD NO 3, UBI COLONY, BANJARA HILLS,
HYDERABAD 500034, TELANGANA

905-211-6323

VOTACEO@GMAIL.COM